

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 180 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 27, మే 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కలియుగంలో కాలయముళ్ళు






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశంలో ఎక్కడ చూసినా ఆర్థికమాన్యం పూర్తిగా దెబ్బతింటుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన మనస్థాపన చెందారు. ఆపరేషన్ సింధూర్ పేరున భారతీయులైన సామాన్యులను కిరాతకంగా హతమార్చిన నలుగురు తీవ్రవాదులను అంతం చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ “కగార్ “ చేస్తున్నామంటూ ఆదివాసి బిడ్డలను అకారణంగా ఎన్కౌంటర్లు చేస్తూ చంపుతున్నారన్నారు. గడచిన మాసం అంతా ఉగ్రవాదులను దేశానికి శత్రువులు చేసిన కేంద్ర ప్రభుత్వం అకాస్మాత్తుగా రూటు మార్చి చత్తీస్గఢ్లో ఎన్కౌంటర్ల పేరు మీద నక్సలిజాన్ని అణచివేస్తున్నామంటూ వృద్ధులను,సామాన్యులను దళితులను కోయ ఆదివాసి బిడ్డలను కిరాతకంగా చంపుతున్నారన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో అకారణంగా పెరిగిపోయిన మతకల్లోలాల దాడులు కాస్త దక్షిణాది రాష్ట్రాలను ప్రభావితం చేసి అంతకన్నా ఎక్కువగా కొనసాగిస్తున్నారన్నారు. అందులో ప్రప్రదంగా ప్రపంచ స్థాయి పరిజ్ఞానం కలిగిన దైవజనులైనా డాక్టర్ ప్రవీణ్ పగడాలను ప్రభుత్వాలే కిరాతకంగా చంపించి సినీ ఫక్కీలో కేసును తప్పుతో పట్టించి చివరకు కేసును ఎటు తేల్చకుండా మద్యస్థంగా అంతం చేయడమే కాకుండా మతవిద్వేశాల పేరు మీద మతోన్మాదులను రెచ్చగొట్టి ప్రవీణ్ పగడాల హత్యపై

- మిగతా 2లో..



కేంద్రం కనుసందల్లో కుట్రలు జరుగుతున్నాయి

భారతీయ సామాన్యులను పొట్టణ పెట్టుకున్న ఉగ్రవాదుల జాడ ఎక్కడ

అవినీతిని అంతం చేయాల్సిందే

భగవత్ స్వరూపమైన మానవుని ప్రాణాలు తోడేస్తున్నారు

క్రైస్తవు పై జరుగుతున్న దాడులు ప్రభుత్వాల కండ్లకు కనిపించడం లేదా

కేంద్రం “సారును “ మెప్పించాలంటే ఆ మాత్రం అంతం చేయాల్సిందేనా !

దళితులను అంతం చేస్తే దేశం బాగుపడ్డట్లేనా!?

అక్రమ కేసులు కడుతున్నారు ఎవని మెప్పుకోసం

తరతరాలు తరగని ఆస్తులు సంపాదిస్తున్నారు ప్రజల పాపం ఊరికే పోదు

ఉగ్రవాదులను అంతం చేయాల్సిన ప్రభుత్వాలు దళితులను చంపుతున్నారు

డాక్టర్ బరిగెల శివ






## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

2





## తడిసిన ధాన్యం కొనాల్సిందే

2

ఆమనగల్లులో రైతుల ఆందోళన

## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

2

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన

**న్యూఢిల్లీ,మే26(జై భీమ్ న్యూస్):**

ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్మహ్మ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు నమోదు అయ్యాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలి స్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.

## తెలుగు వర్సటీ కోర్సులకు అడ్మిషన్లు

నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్) :**

సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ-2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

2

రైతన్నలకు మాత్రం మొండిచేయి
కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు



## కవిత లేఖ ఎఫెక్ట్

బిజెపిపై విమర్శలకు దిగిన కెటిఆర్
చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయాలపై పోస్ట్

6

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కలియుగంలో కాలయముళ్ళు

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నిస్తున్న పోరాటదారులపై భయానతి భయంకరమైన దాడులకు ఉసిగొలుపుతున్నారన్నారు. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లోనీ తెలుగు రాష్ట్రాల్లోనైతే నాలుగు నెలలుగా విపరీతమైన దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పోలీసు యంత్రాంగాలు న్యాయస్థానాలు క్రైస్తవ సమాజం పట్ల కనీసం జాలి చూపకపోగా దాడులను పెంచి పోషిస్తున్నారన్నారు. అది కూడా సామాన్య దళితులపై చిన్నస్థాయి క్రైస్తవులపై దాడులు చేయిస్తున్నారు తప్ప ఉన్నతమైన స్థాయి కలిగిన వాళ్లపై కన్నెత్తి చూడకుండా ఉసెత్తడం లేదన్నారు.తెలంగాణలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రజా పాలన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం, కట్టడి చేయకపోవడం ప్రజా పాలనలోని భాగమేనా అని ప్రశ్నించారు.భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కులను ప్రభుత్వాలు పూర్తిగా అణిచివేస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగానికి విలువనిస్తున్నామంటూనే దళితులను కిరాతకంగా హతమారుస్తున్నారు. పవిత్రమైన భగవంతుని నమ్ముతూ అకారణంగా ప్రజల ప్రాణాలను తీయిస్తున్నారన్నారు.ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కలిగిస్తామని ప్రమాణ పూర్వకంగా హామీ ఇచ్చిన ప్రభుత్వాలు గద్దెనెక్కగానే సామాన్యులపై గాండ్రిస్తున్నాయన్నారు. విపరీతమైన అవినీతిని పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు వాటిని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రజల మనోభావాలను, మనుస్సులను మళ్ళించే విధంగా మతాల మధ్య చిచ్చులు పెడుతూ దాడులు చేయి స్తుండడమే కాకుండా మరోవైపు ఎన్కౌంటర్ల పేరున సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ప్రభుత్వాల పనితీరును ప్రశ్నిస్తే చాలు కిరాతకమైన వ్యక్తులుగా పరిగణిస్తున్నారన్నారు. అసలుకైతే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలను పూర్తి స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కులు భారత పౌరులుగా ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు.ప్రభుత్వాలను పొగిడినప్పుడు ఎంతైతే అనుకూలంగా స్వీకరిస్తారో ప్రభుత్వాలు తీరును ప్రశ్నిస్తున్నప్పుడు కూడా అంతే అనుకూలంగా స్వీకరించాలన్నారు. అల్లాడుతున్న రైతులను ఆదుకోవడంలో ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. రైతును గోస పెట్టిన ప్రభుత్వాలు రాష్ట్రాలను ఎలా పాలించగలవన్నారు. రైతులు పడుతున్న అరిగోసే రాజీలేని పోరాటాలను చేయిస్తున్నాయన్నారు. దిక్కుమాలిన పనులకు కోట్ల రూపాయలను కేటాయించడం కన్నా సాధ్యమైనంత మేరకు వ్యవసాయ రంగానికి విద్యారంగానికి వైద్య రంగానికి నిధులు కేటాయిస్తే బాగుంటుందన్నారు.తెలుగు రాష్ట్రాలలో భూకబ్జాలు జరగడం లేదని ప్రభుత్వాలు శ్వేత పత్రాలు విడుదల చేయగలవా అని సూటిగా అడిగారు.దినదినానికి పెరిగిపోతున్న అవినీతిని ప్రభుత్వాలు కట్టడి చేయలేవా అని నిలదీశారు.అవినీతి లెక్కలన్నీ కక్కిస్తూ రికవరీ చేయాలన్నారు. దోపుడు సొమ్ముతో దొరలవ్వగలరేమోగాని ప్రజల మనసుల్లో స్థానం సంపాదించలేరన్నారు. అవినీతిని ప్రశ్నిస్తున్నోళ్ళ ప్రాణాలు తీస్తున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల్లో బినామీ ఆస్తుల లెక్కలు బయటకు వచ్చేది ఎన్నడంటూ ప్రజలు అడుగుతున్నారన్నారు. సామాన్యుల ఉసురు పోసుకునుడు తప్ప సాధించింది ఏమీ లేదని ప్రభుత్వాలు తలపెడుతున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు.ప్రభుత్వాల పనితీరు మెరుగునపడుడేమో గాని ప్రజలు ఆగమవుతున్నారన్నారు.ప్రభుత్వ అధికారకార్యాలయాలలో చేతివాటం లేనిది ఎక్కడ పనులు జరగడం లేదన్నారు.సామాన్యులతరపున నిలబడి న్యాయం చేయాల్సిన నాయకులు పైసల సంపాదనలో పడి వ్యాపారాలు చేస్తున్నారన్నారు.అధికారులంతా ప్రజాసేవలో జవాబుదారీతనాన్ని మరిచిపోయారన్నారు.అడప దడప నాయకులు ప్రజా సేవలో దూసుకుపోతూ ప్రజల వెన్నంటి నిలిచి ప్రజల కోసం పని చేస్తున్నారన్నారన్నారు. ఆంధ్రాలోనైతే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అడ్డగోలుగా తిడుతున్నారన్నారు.ప్రభుత్వ వ్యవస్థల పనితీరుపై భగ్గుమంటున్న ప్రజలకు సమాధానాలు చెప్పే నాయకులే కరువయ్యారన్నారు.సామాన్యులపై చేపడుతున్న కఠినమైన చర్యలు సంపన్నులపై తీసుకోగల ధైర్యసాహసాలు ప్రభుత్వాలకు పోలీస్ అధికారులకు ఉన్నాయా అంటూ అడిగారు.ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజలకు దొరకకుండా పరిపాలించడం కొత్తరకపు పాలనను పరితపిస్తుందన్నారు.పాత ఫీజుల బకాయిలు విద్యార్థులను చిత్రవధకు గురి చేస్తున్నాయన్నారు.తెలుగు రాష్ట్రాల్లో విద్యాభివృద్ధిని కొనసాగిస్తున్నామంటూ విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా వినూత్న రీతులుగా బాధలు పెడుతున్నారన్నారు.ప్రభుత్వాల పరిపాలన బడ్జెట్ లక్షల కోట్లలో ఉంటుండగా పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యకు సరైన సమయంలో తగిన రీతులుగా ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం ప్రభుత్వాలు మొండి వైఖరికి నిదర్శనం అన్నారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కంటే పేద విద్యార్థులకు పాత ఫీజుల బకాయిలు చెల్లించడం మేలని సూచించారు.చదువులు పూర్తయిన విద్యార్థులు అదనపు భారంగా చెల్లించాల్సిన ఫీజులను సకాలంలో చెల్లించలేక ధ్రువపత్రాలను తీసుకోలేక ఉద్యోగాలు పొందుకోలేక జీవిత లక్ష్యాలను చేరుకోలేక పలు రకాలుగా వేదన పడుతున్నారన్నారు. ఎక్కడ చూసిన విద్యారంగ సమస్యలు పతాకస్థాయిలో పెరిగిపోతుండగా విద్యాసంస్థలలోని అధికారులు సమస్యలు సృష్టించి పెంచి పోషిస్తూ ప్రభుత్వాలను బదునం చేస్తున్నారన్నారు.విద్య వ్యవస్థల్లో జరుగుతున్న అవినీతి దోపిడిని అడిగే నాథుడే లేడన్నారు. కట్టడి చేయాల్సిన ప్రభుత్వాలు గాలికి వదిలేసారు అన్నారు.కేంద్రంలోని పెద్దమనిషిని మెప్పించాలంటే తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులపై ఆమాత్రం దాడులు చేయించాలా అని గేలిచేశారు.దేశంలో ఎక్కడ చూసినా రాజకీయ వైరుధ్యాలే తప్ప ప్రజాసేవను మర్చిపోతున్నారన్నారు.ఫ్యాషన్ రాజకీయాలకు అలవాటు పడుతున్న ప్రభుత్వాలను చూస్తుంటే గమ్మదిగా అనిపిస్తుంది అన్నారు.సామాన్య క్రైస్తవుల ప్రాణాలను కిరాతకంగా బలిగొంటున్న మతోన్మాదులు రాజకీయ శక్తులు కలియుగంలో కాలయముళ్ళాంటి వారని సంబోధించారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పని చేయాల్సిన నాయకులు ప్రజల వద్దకు పరిగెత్తుకుంటూ పోయి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రజాసేవను చేసి నిరూపించాలన్నారు.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

**మనకు హాని కలిగించే చర్యలతోనో సరి**
**భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే**
**పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి**
**గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు**

**గాంధీనగర్,మే26(జై భీమ్ న్యూస్):**

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.



# వంశీకి వరుస షాక్‌లు

**నకిలీ ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ తిరస్కరణ**
**అస్వస్థతో గుంటూరు ఆస్పత్రిలో చికిత్స**
**భార్య పంకజశ్రీని అనుమతించని పోలీసులు**

**విజయవాడ,మే26(జై భీమ్ న్యూస్):**

వైఎస్సార్ కాంగ్రెస పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి.. ఇప్పటికే నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను నూజివీడు కోర్టు కొట్టివేసింది.. మరోవైపు.. వల్లభనేని వంశీనీ రెండోసారి కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు.. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వంశీని మూడు రోజులపాటు- కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు తాజాగా పిటిషన్ వేశారు.. ఇప్పటికే ఇదే కేసులో రెండు రోజుల పాటు వల్లభనేని వంశీని న్యాయస్థానం కస్టడీకి ఇచ్చింది.. అయితే, వంశీ సరిగా విచారణకు సహకరించక పోవటంతో మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు మరోసారి కోర్టు మెట్లు ఎక్కారు.. అయితే, పోలీసుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన నూజివీడు కోర్టు.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.. కాగా, ఇప్పటికే పలు కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ పొందారు వల్లభనేని వంశీ.. కానీ, చివరల్లో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో కోర్టు వల్లభనేని వంశీపై పీటీ- వారెంట్‌కు అనుమతి ఇవ్వడంతో కథ అడ్డం దిరిగింది.. ఇక, నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీ పలుమార్లు అస్వస్థతకు గురయ్యారు.. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయన్ను పోలీసులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తుండగా.. ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు.. మరోవైపు.. ఈ విషయం తెలుసుకుని జీజీహెచ్‌కు చేరుకున్న వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీని.. వంశీని కలిసేందుకు పోలీసులు అనుమతించలేదు.. దీంతో, ఆమె పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మరోవైపు.. నూజివీడు కోర్టులో వల్లభనేని వంశీకి చుక్కెదురైంది. వంశీ మోహన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు వల్లభనేని వంశీ.. అయితే, దీనిపై వాదనలు విన్న న్యాయమూర్తి.. బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. వంశీ ప్రస్తుతం ఇదే కేసులో అరె÷-టసై విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం విదితమే.. ఇకపోతే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు పోలీసులు తీసుకొచ్చారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వంశీకి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తీసుకొచ్చారు. వంశీ పోలీస్ కస్టడీలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ముందుగా కంకిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సోమవారం ఉదయం కంకిపాడు నుంచి గుంటూరు జీజీహెచ్‌లో చేర్చారు. వల్లభనేని వంశీ ఆరోగ్యపరిస్థితి తెలుసుకునేందుకు ఆయన భార్య పంకజశ్రీ గుంటూరు జీజీహెచ్‌కు వచ్చారు. వంశీని కలిసేందుకు పంకజశ్రీకి పోలీసులు అనుమతించలేదు. వైద్యం జరుగుతుందని, కలిసేందుకు వీలులేదని పోలీసులు స్పష్టం చేశారు. దాంతో పోలీసులతో వంశీ భార్య వాగ్వాదానికి దిగారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

**రైతన్నలకు మాత్రం మొండిచేయి**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు**



**సిద్దిపేట,మే26(జై భీమ్ న్యూస్):**

అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జీలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు-పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

**తడిసిన ధాన్యం కొనాల్సిందే**
**ఆమనగల్లులో రైతుల ఆందోళన**

**రంగారెడ్డి,మే26(జై భీమ్ న్యూస్):**

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదుట సోమవారం రైతులు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్షయంతో కొనుగోల పక్రియ మందకొడిగా సాగుతోందదని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్షయంతో మార్కెట్‌కి తీసుకువచ్చిన ధాన్యాన్ని నెలలకొద్దీ కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తుతున్నాయని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకుంటు-న్నా వారిని పట్టించుకోవడం లేదంటూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్య నాయక్ ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్, సీతారాం రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. ఒకానొక విషయంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, పార్టీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల ధర్నా నేపథ్యంలో శ్రీశైలం???హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పత్యా నాయక్‌ను కల్వకుర్తి మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ ఎంపిటిసి సరిత పంతు నాయక్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్ తదితరులు పరామర్శించారు.

# ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

**కెటిఆర్‌కు ఎసిబి నోటీసుల**

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానఅని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

# సూరారం కార్పోరేటర్‌పై కేసు

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

ఆర్థిక లావాదేవీల్లో జోక్యం చేసుకొని బెదిరించారంటూ జీహెచ్ఎంసీ పరిధిలోని సూరారం కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదైంది. కోర్టు అనుమతితో ఆయనపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. ఇల్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలంటూ అంజన్ గౌడ్ అనే వ్యక్తిని కార్పొరేటర్ బెదిరించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంజన్ గౌడ్ మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించాడు. అంజన్ గౌడ్‌ను కాపాడిన పోలీసులు కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

# సంపాదకీయం

## శనీశ్వర పూజతో అంతా శుభమే

"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

## ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి

రష్యా మొత్తం 367 క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్ పై విరుచుకుపడింది. ఈ దాడుల్లో కనీసం 12 మంది మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. ఉక్రెయిన్ వైమానిక దళ ప్రతినిధి యూరీ ఇగ్నాత్ మాట్లాడుతూ, 2022లో పూర్తిస్థాయి దండయాత్ర మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ భూభాగంపై ఇంత పెద్ద సంఖ్యలో వైమానిక ఆయుధాలతో జరిగిన దాడి ఇదే అత్యంత భారీది అని ఆయన పేర్కొన్నారు. కీవ్ నగరంలోనే నలుగురు మరణించగా, 16 మంది గాయపడ్డారు. డ్రోన్ శకలాలు పడి నివాస భవనాలు, ఒక వసతిగృహం దెబ్బతిన్నాయి. "నిద్రలేని రాత్రి తర్వాత ఉక్రెయిన్‌లో ఇది ఒక కష్టతరమైన ఆదివారం ఉదయం" అని విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జైటోమిర్ ప్రాంతంలో 8, 12, 17 ఏళ్ల ముగ్గురు చిన్నారులు మరణించిన వారిలో ఉన్నారు. ఖ్మెల్నిట్స్కీలో నలుగురు, మైకోలైవ్‌లో ఒకరు మృతిచెందారని అత్యవసర సేవల అధికారులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయి. మార?లివ్కా గ్రామంలో అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి.

## పట్టపగలే అకాలీదళ్ కౌన్సిలర్ ను కాల్చి చంపారు..

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో గుర్తు తెలియని దుండగులు శిరోమణి అకాలీదళ్ కౌన్సిలర్ హర్జిందర్ సింగ్ బహ్మన్‌ను పట్టపగలు కాల్చి చంపారు. ఛెహర్తా ప్రాంతంలోని గురుద్వారా సమీపంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన సింగ్ పై కాల్పులు జరిపారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. వేదిక నుండి బయలుదేరిన కొద్దిసేపటికే మోటార్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు కౌన్సిలర్‌పై మెరుపుదాడి చేశారు. ఆయనపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో తీవ్రంగా గాయపడిన సింగ్.. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనపై స్పందించిన అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హర్పాల్ సింగ్ రాంధావా.. "హర్జిందర్‌ను బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మరణించాడు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది" అని తెలిపారు.

# కౌలు రైతులపై శీతకన్ను

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖీుతీఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబందాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు. అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011- 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 -22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక స్టడీ తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక మంది కౌలుదారులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణలు అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవంగా చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడించాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూన చట్టంలో ప్రభుత్వ అందించే అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేడని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూన చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు. గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు. ఇందులో రెండు లక్షలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక (24% నుండి 60% వరకు) వడ్డీలకు అప్పులు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో కూడా కౌలు రైతులు సంఖ్య ఎక్కువగానే ఉంది. పాలక ప్రభుత్వాలన్నీ భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ పేద, కౌలు రైతుల వ్యతిరేక విధాలు అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వాలు చేసిన కౌలు చట్టాలన్నీ అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ చట్టాలేవి కౌలు రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాయి. ఈ వాస్తవాన్ని తెలంగాణ కౌలు రైతులు గమనించి సమగ్రమైన కౌలుదారీ చట్టం కోసం గత ఉద్యమాల స్ఫూర్తితో ఉద్యమించాలి.



# ఎల్ఐసీ గిన్నిస్ రికార్డు

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఒక్కరోజులోనే 5,88,107 పాలసీల ద్వారా వెయ్యి కోట్ల రూపాయల ప్రీమియాన్ని 4,52,839 ఏజెంట్ల ద్వారా సేకరించి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించింది. దీనికి సంబంధించి ఎల్ఐసీ ఛైర్మెన్ సిద్ధార్థ మహంతికి ధ్రువీకరణ పత్రాన్ని గిన్నిస్ బుక్ నిర్వాహకులు అందజేశారు. జనవరి 20న దేశవ్యాప్తంగా "మాడ్ మిలియన్ డే" పేరుమీద నూతన వ్యాపారాన్ని సేకరించే లక్ష్యంతో ఏజెంట్లందరినీ పుర మాయించి ఎల్ఐసీ ఈ ఘనత సాధించింది. ఆ కార్యక్రమాన్ని దిగ్విజం చేసిన ఉద్యోగులు, ఏజెంట్లు, మార్కెటింగ్ అధికారులు సర్వదా అభినంద నీయులు. ఎల్ఐసీ రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని రికార్డులను నెలకొల్పే అవకాశముందని దీని ద్వారా ప్రస్ఫుటమవుతున్నది. గతేడాది ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డీఏఐ) ఏజెంట్ల కమిషన్, తదితర మార్పులను ఏకపక్షంగా అమలు చేసింది. దీంతో సంస్థలో కొంత నిస్పృహ పూరిత వాతావరణం నెలకొంది. మరోవైపు చట్టాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి విదేశీ పెట్టుబడికి అనుకూలంగా ఇన్సూరెన్స్ రంగాన్ని మార్చే ప్రయత్నాలను కేంద్రం ముమ్మరం చేసింది. ఇన్సూరెన్స్ ప్రీమి యంపై జీఎస్టీని తగ్గించడంపై తాత్సారం చేస్తున్నది. అవసరం లేకున్నా జరిపిన వాటాల ఉపసంహరణ (ఐపీఓ) కూడా ఎల్ఐసీకి నష్టదాయకమే. ప్రతికూల పరిస్థితులన్నింటి మధ్య ఒక్క రోజులోనే మహత్తర రికార్డును సాధించడానికి నెహ్రూ స్థాపించిన ఈ ఆధునిక దేవాల యం పట్ల ప్రజలకున్న విశ్వాసమే కారణం.ఎల్ఐసీలో మెజారిటీ కార్మిక సంఘమైన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్రతి సంవత్సరం జనవరి 19ని ఇన్సూరెన్స్ బిజినెస్ జాతీయ దినోత్సవాన్ని నిర్వ హిస్తూ నూతన వ్యాపార విస్తరణ కోసం కృషిచేస్తున్నది. ఛైర్మెన్ పిలుపు మేరకు సదరు దినోత్సవాన్ని జనవరి 20న జరపాలని సభ్యులందర్నీ పురమాయించి ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. పాలసీదారులకు గట్టి నమ్మకదారిగా ఉంటూ ప్రతిఫలాత్మక ఫలితాలను ఇవ్వడంలో ముందున్న ఎల్ఐసీలోకి యుకరక్తం రావాల్సిన ఆవశ్యకత ఉంది. రానున్న పదేండ్లలో పెద్ద సంఖ్యలో ఎల్ఐసీలో ఖాళీలు ఏర్పడబోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. కానీ, కేంద్రం ఈ విషయంలో సహ కరించక పోవడం దురదృష్టకరం. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకునేందుకు, కొత్త నియామకాలను చేపట్టేందుకు, ప్రతిభావంతులైన ప్రస్తుత సిబ్బందిని మరింత కార్యోన్ముఖులను చేసేందుకు ఎల్ఐసీకి స్వయం ప్రతిపత్తి కల్పించడం ఎంతో అవసరం. ఇది దేశ ఆర్థిక స్వావలంబనను పరిపుష్టం చేసే అంశం.మనదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసీతో పాటు మరో 26 కంపెనీలు న్నాయి. ఎల్ఐసీ ఒక్కరోజులో సాధించిన ఘనతను కొన్ని కంపెనీలు ఏడాది మొత్తం పనిచేసినా సాధించట్లేదు. దీన్నిబట్టే ఎల్ఐసీ పట్ల ప్రజలకున్న విశ్వాసమేంటో అర్థమవుతున్నది. ప్రయివేటు కంపెనీల వ్యాపా రాల్లో యాభై శాతం తప్పుదోవలోనే జరుగుతున్నట్టు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక సర్వే ఎత్తిచూపింది. ఆ కంపెనీల్లో సిబ్బంది తొలగింపు నిష్పత్తి కూడా ఎక్కువే. పైగా, అవి పట్టణ ప్రాంతాలకే పరిమితం. ఎల్ఐసీ మాత్రం తన లక్ష్యాన్ని ఏనాడు కూడా మర్చిపోలేదు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ మంది ప్రజలకు ఇన్సూ రన్స్ కవరేజీ అందించే బాధ్యతను భుజాన వ్టేసుకున్నది. ఇలాంటి తరు ణంలో ఎల్ఐసీని కేంద్ర ప్రభుత్వం బలపర్చడం దేశ భవిష్యత్తుకు అవసరం.

# ఉగ్రవాదులను లోపలికి చొరబడి కొడుతాం

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాదంపై ఉపేక్ష ఉండదు. దెబ్బకు గట్టి దెబ్బ బారతదేశ విధానం అని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి ఇతర చర్యలు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా థరూర్ నాయకత్వపు బృందం ఆదివారం అమెరికాలో మీడియాతో మాట్లాడింది. పహల్గాం ఉగ్రదాడి తరువాతి క్రమంలో రివాజు మారింది దెబ్బకు దెబ్బ , మరింత గట్టి దెబ్బ తప్పదని భారత్ రుజువు చేసిందని ఈ కీలక ఎంపిల బృందం నేత థరూర్ తెలిపారు. పాక్‌లో కూర్చోవడం, ఇండియాలో ఉగ్రదాడులకు పాల్పడటం, అమాయకులను చంపివేయడం, తమకేమీ కాదని తప్పించుకుందామంటే ఇక కుదరదు. ఉగ్రదాడులకు పాల్పడ్డ వారు ఎక్కడున్నా , వారిని పసిగట్టి , వారిని ఎంచుకుని దెబ్బ తీయడం ఇప్పటి మన పంథా అయిందని థరూర్ తెలిపారు. ఉగ్రవాదం ఎంచుకుని పౌరుల ప్రాణాలతో సయ్యాటకు దిగాలని అనుకుంటే అటువంటి వారు ఇక మూల్యం చెల్లించుకోవాల్సిందే అని థరూర్ తెలిపారు. థరూర్ సారథ్యపు ఎంపిల బృందం అమెరికా సహా బ్రెజిల్, కొలంబియా, బ్రెజిల్, గియనా, పనామా, కొలంబియాలలో పర్యటిస్తుంది. పాకిస్థాన్ ఉగ్ర వైఖరిని ఎండగట్టేందుకు భారతదేశ విశ్వ యత్నాల్లో భాగంగా ఎంపిల బృందాలు ఖరారు అయ్యాయి. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ంఎపిల బృందం కొందరు నిర్ణీత ఎన్‌ఆర్‌ఐ ప్రముఖులతో ఇష్టాగోష్టిగా మాట్లాడింది. చర్యకు ప్రతిచర్య కటువుగా ఉంటుందనేది ఇప్పుడు శత్రువుకు తెలిసివచ్చేలా చేశామని థరూర్ తెలిపారు. పాక్‌లో తిష్టవేసుకోవడం , దాడులు సాగించడం , తాము భద్రం అనుకునే వీరికి ఇవి కాలం చెల్లేరోజులే అవుతాయని హెచ్చరించారు. భారత్ ఏ చర్యను ముందుగా ఆరంభించదు. అయితే ఎదుటి పక్షం ఏదైనా చేపడితే ఇందుకు ప్రతిగా సమాధానం గట్టిగానే ఉంటుందని ఆపరేషన్ సిందూర్‌తో తేటతెల్లం అయిందని కాంగ్రెస్ పెద్దల అధికారిక సమ్మతి లేకుండానే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపిల బృందానికి నాయకత్వం వహిస్తున్న థరూర్ తెలిపారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులకు ఇప్పుడు తొలిసారి సరైన సందేశం వెలువరించడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదులు ఆరంభించారు, దీనికి భారత్ ధీటుగా స్పందించింది. 88 గంటల నిడివి యుద్ధంలో ఏం జరిగిందనేది అందరికీ తెలుసునని చెప్పారు. థరూర్ బృందంలో జెఎంఎం ఎంపి సర్ఫరాజ్ అహ్మద్, టిడిపి నుంచి గంటి హరీష్ గంటి మాధుర్ బాలయోగి, బిజెపికి చెందిన సుశాంక్ మని త్రిపాఠీ, బిజెపికే చెందిన భువనేశ్వర కల్తియా ఇతరులు ఉనానరు. ఈ ఎంపీల బృందం శనివారం ఇక్కడికి వచ్చింది.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి ఫిర్యాదు ప్రత్యేక వాట్సప్ నెంబర్

**జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కుటుంబ సంక్షేమ శాఖ సూచనల మేరకుహనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం తన చాంబర్లో లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు వాట్సప్ నెంబర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పడం, తెలుసుకోవడం చట్టరీత్యా నిషేధమని పి.సి.పి.ఎన్.డి.టి చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా పుట్టబోయే బిడ్డ ఆడపిల్ల అని తెలుసుకొని అబార్షన్లకు పాల్పడినా వారి గురించిన సమాచారాన్ని 6300030940 వాట్సాప్ నెంబర్ కు సమాచారాన్ని అందించాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే 104, 181,1098, డయల్ 100 టోల్ ఫ్రీ నంబర్లకు %జూఅస్వ్-జూఎశీఎజూశ్రీఖఅఔంఎప్తశీప్త్రఅఎఏప్త్రఝఅశ్రీ% కి కూడా ఫిర్యాదు చేయవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల అర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్, మేన శ్రీను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 113 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ ఏసిబి ట్రాప్

**ఓ వ్యక్తి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు...**

**సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావుద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి పట్టు బడ్డ సబ్ రిజిస్ట్రార్ అరుణ, ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి మొత్తం రూ 50 వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలకు అంగీకారం.

## ఇండోనేషియా అధ్యక్షునితో చైనా ప్రధాని భేటీ

చైనా ప్రధాని లి కియాంగ్ ఆదివారం ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవొ సుబియాంటోతో భేటీ అయ్యారు. వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ మార్గాలపై చర్చలు జరపనున్నారు. బాహ్య సవాళ్లు పెరుగుతున్నప్పటికి ఈ ఏడాది చైనా ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధించిందని ఉద్ఘాటించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోందని అన్నారు. ఏకపక్షవాదం, రక్షణ వాదం పెరుగుతున్నాయని, బెదిరింపు ప్రవర్తన పెరుగుతోందని అన్నారు. ఆదివారం సాయంత్రం ఇండోనేషియా %-% చైనా బిజినెస్ రిసెప్షన్‌లో లి కియాంగ్ ప్రసంగించనున్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేని కిడ్స్ ప్లే స్కూల్స్‌ను మూసివేయాలి

**జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ కి వినతి పత్రం అందజేత**

**ఎల్తూరి సాయికుమార్ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వీధికి ఒక కిడ్స్ ప్లే స్కూల్స్ ను నడిపిస్తున్న పట్టించుకోని హనుమకొండ జిల్లా ఎంఈఓ, అదేవిధంగా డీఈఓ. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లే కిడ్స్ స్కూల్స్ నడిపిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అదేవిధంగా విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎల్కేజీ, యూకేజీ, నర్సరీలకే లక్షల ఫీజు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నడిపిస్తూ వారికి ఉండవలసిన ప్రాంతంలో ఉండకుండా ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ లో క్లాసులు చెప్తూ వారికి ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండానే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు నడిపిస్తున్నారు. ప్రమాదవశాత్తు విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అని ఈ సందర్భంగా మేము అడుగుతున్నాం. కాబట్టి దయతలిచి స్థానిక హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కిడ్స్ ప్లే స్కూల్స్ ను తక్షణమే మూసివేయాలని ఈ సందర్భంగా మనవి చేయడం జరుగుతుంది. అదేవిధంగా హనుమకొండ జిల్లా డీఈఓ ఎం ఈ ఓ లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. కాబట్టి ఈ చిన్నారి పిల్లలకు తగిన న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి





**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**

**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సిఎస్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందు హైద్రాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కెఎంసి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న స్వామి బోనమెత్తి సందడి చేసిన ఎమ్మెల్యే నాగరాజు





**డప్పు సప్పులతో, మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే నాగరాజుని ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమ సోదర సోదరీమణులు**

**శ్రీ బీరన్న కామరాతి స్వామి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హాసన్ పర్తి శ్రీ బీరన్న ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి గొల్ల గొంగడి కప్పి ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమ సోదరులు. అనంతరం గొల్ల కురుమ ఏర్పాటు చేసిన బోనాలను ఎత్తిన ఎమ్మెల్యే నాగరాజు. అనంతరం హాసన్ పర్తి టౌన్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... గొల్ల కురుమ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వీరన్న కామారాతి బోనాల పండుగ పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజ స్వామి వారి ఆశీస్సులు పొందడం నాకు చాలా సంతోషంగా అనిపించింది. అలాగే గుడికి వచ్చే కచ్చ రోడ్డుకు 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసి విధంగా కృషి చేస్తానని గొల్ల కురుమ సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎల్ఐసి వెంకన్న, గొర్రె కిరణ్, తాళ్ల మధు, మాజీ దేవస్థానం చైర్మన్లు అరెల్లి వెంకట స్వామి, జన్ను రవీందర్, బస్కురి శ్రీనివాస్, డైరెక్టర్లు కనపర్తి రాజు, వేల్పుల సాంబయ్య, కొండమిది సంతోష్, శీలం రమేష్, బిగుల సురేష్, నాయకులు మేకల ఆనంద్, పోతరాజు ప్రభాకర్, నన్నంశెట్టి స్వామి, పెద్దమ్మ నరసింహ రావు, వేల్పుల సంపత్ సాయిని రామ్ రాజు వల్లల గంగన్న, పార్ష సతీష్, గారిగె రాజు, రామంచ ఐలయ్య, సందరాజ్ సంతోష్, పల్లపు అనూష, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గొల్ల కురుమ సోదరులు భక్తులు తదితరులు ఎత్తున పాల్గొన్నారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు : మంత్రి సీతక్క

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మహానగరంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు సమావేశం అయ్యారు. ఈ సమావేశా నికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు ఇతర ఉన్నతాధికా రులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లు గా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్లా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెం ట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు. గత ఆరు నెలల్లో సకాలం లో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు. ప్రతి ఒక్క రిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదా హరణగా నిలుస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలు స్తోంది. ట్రాఫిక్ అసిస్టెంట్లు గా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండ ర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.



# రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరఫున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. చెరువుల కట్టలు బలోపేతంగా ఉండేటట్టు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పునరుద్ధరణ చర్యలు తీసుకునే విధంగా పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, ది వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలన్నారు. తగిన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలే అవకాశాలున్నచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేలా సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఏఓ రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి రమా కాంత్, డిఎంహెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే నారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ పోటీదారులకు శుభవార్త..

**పంచాయతీ ఎన్నికలపై వెలువడనున్న కీలక ప్రకటన**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి 15 నెలలు కావొస్తుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం (సెంట్రల్ గవర్నమెంట్) 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక అప్డేట్ బయటకు వచ్చింది. జూన్ 2, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (తెలంగాణ స్టేట్ ఫార్మేషన్ డే) రోజున లోకల్ ఎలక్షన్లపై సర్కార్ పెద్దలు లేదా సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా కీలక ప్రకటన చేయనున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా జూన్ 5లోగా రాష్ట్ర ఎన్నికల సంఘం (స్టేట్ ఎలక్షన్ కమిషన్) నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని సమాచారం. అయితే, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పంచాయతీ రాజ్) కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్లో సీఎం రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం సూచించనట్లుగా సమాచారం. మరోవైపు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెబుతారంటూ విపక్ష పార్టీల నేతలు కామెంట్ చేస్తున్నారు.

# నాయిని అడుగులు...అబివృద్ధికి పరుగులు

**పదేండ్ల సమస్యకు.. పది నిమిషాల్లో పరిష్కారం**

**యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**


**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ పశ్చిమనియోజకవర్గం కాజీపేటలోని 47వ డివిజన్ కడిపికొండ ఫ్లయ్ఓవర్ బ్రిడ్జ్ సమీపంలోని %జుూూ% (ఎలక్ట్రికల్ లోకో షెడ్) వద్ద గల రైల్వే ట్రాక్ కిందినుండి ఉన్న కల్వర్టును శుభ్రపరిచె కార్యక్రమాన్ని సోమవారం రోజు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంబించారు. కల్వర్టులో కూరుకుపొయిన చెత్త వల్ల వర్షాకాలంలొ నీరు నిలిచి బుడిదిగడ్డ, బాబుజినగర్,డిజిల్ కాలని,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు మునిగిపోయి అయా ప్రాంతాల్లొ నివసించె వారి ఇండ్లల్లొకి నీరుచేరి ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యెవారు, కొద్దివానకె కాజీపేట రైల్వే స్టేషన్ మూనిగిపొయేది దానిద్వారా నీరు బయటికివచ్చి రొడ్లన్ని జలమయమై చిరు వ్యాపరస్తులు వాహనదారులు ఇబ్బందులపాలైయ్యెవారు. రానున్న వానకాలం దృష్ట్యా మల్లి ఇలాంటి సమస్య తలెత్తకూడదని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రైల్వే అదికారులతో కలిసి ఈఎల్ఎస్ వద్ద గల కల్వర్టుని పరిశీలించి తక్షనమె తగు చర్యలు చేపట్టాలని సంబదిత జిడబ్ల్యూఎంసి, ఎంహెచ్ఓ, మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులకు అదేశాలు జారి చేశారు, తద్వార జిడబ్ల్యూఎంసి నుండి వెంటనే రెండు జేసీబీ లను తెప్పించి పనులను ప్రారంబించారు. కల్వర్టు శుద్దికరణ, నిర్మాణ పనులు యుద్దప్రాతిపదికన జరగాలని రానున్న వర్షాలకు చుక్క నీరు నిల్వకుండ చెయ్యలని ఎలాంటి అవసరం ఉన్న తక్షనమె తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అదికారులకు సూచించారు, కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్బంగ అయన తెలియజేశారు. పదేండ్ల సమస్యను తన దృష్టికి తీసుకురాగానె పది నిమిషాల్లొ పరిష్కారం చూపినందుకు స్థానిక ప్రజలు అనందంతొ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ రైల్వే, మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులు ఎంహెచ్ఓ, జిడబ్ల్యుఎంసి సిబ్బందితో పాటు స్థానిక కార్పోరేటర్లు,మాజి కార్పొరేటర్లు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు,కాంగేస్ సీనియర్ నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.5300/CMRF-LOC/2025, Dated:24-05-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:22-05-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of POREDDY BHAGYALAXMI, W/O BALAMALLAIAH, 2-72/2/A, ANUPURAM, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo Craniotomy plus Clipping.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
POREDDY BHAGYALAXMI,
W/O BALAMALLAIAH,
2-72/2/A, ANUPURAM, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన పోరెడ్డి భాగ్యలక్ష్మి కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ బీరన్న కామరాతి మహొత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మర్తినేని ధర్మారావు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి నగరంలో శ్రీ బీరన్న కామ రాతి కళ్యాణ మహొత్సవంలో భాగంగా నాల్గవ రోజు కురుమ-గొల్ల లగ్న బోనాలు కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు పాల్గొన్నారు. అనంతరం శ్రీ బీరన్న దేవాలయాన్ని సందర్శించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, హాసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, కార్యదర్శి దాది మధుసూదన్,సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, దాడి రాజు, వేల్పుల మహేందర్, మారం కుమార్, మారం రాజేష్, శీలం బిక్షపతి, మారం శ్రీకాంత్, ప్రశాంత్,యాదవ,కురుమ సభ్యులు గ్రామ ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాసన్ పర్తి నామమాత్రంగా త్రాగునీరు లేని చలివేంద్రాలు

**రోజుకు రెండు క్యాన్లు మాత్రమే...**

**బీజేపీ యువమోర్చా హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం పరిస్థితి చూస్తే నిజంగా విచారకరం. నీళ్లు లేని చలివేంద్రం, రోజుకు కేవలం రెండు క్యాన్లకే పరిమితం అని చెప్పడమేంటి? ఇది ప్రజలకు ఉపశమనం కలిగించడానికి పెట్టిన చలివేంద్రమా? వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం ఎన్ని చలివేంద్రాలు ఉన్నాయి? వాటి నిర్వహణకు ఎలాంటి నియమాలు ఉన్నాయి? వాటర్ సూపర్వైజర్కి అడిగితే "రోజుకు రెండు క్యాన్లు మాత్రమే" అంటున్నాడు, కాంట్రాక్టర్ ఎవరు అని అడిగితే "తెలీదు" అంటున్నాడు. ఇది ప్రజా సేవక విరుద్ధంగా ఉంది. భారతీయ జనతా యువమోర్చా హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్ నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సూటి ప్రశ్న... ప్రజా సొమ్ముతో ఏర్పాటైన ఈ చలివేంద్రాలు ఎందుకు ప్రజలకు సరిగ్గా ఉపయోగపడటం లేదు? బాధ్యత ఏది? దీనిని వెంటనే పరిష్కరించాలి!.

# చందుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య..

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**



చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను సోమవారం రోజు అతి కిరాతకంగా హత్య చేశారు. చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ, (60)అనే మహిళ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రధాన రహదారిపై అతి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయి నట్టు తెలిసింది, భూ తగాదాలే ఈ హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది.

# కవిత లేఖ ఎఫెక్ట్

**బిజెపిపై విమర్శలకు దిగిన కెటిఆర్**
**చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్**

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# క్రిమినల్‌ను పట్టుకోవడానికి వెళ్లి మృత్యువాత

**కానిస్టేబుల్‌పై దుండగుల కాల్పులు**

**న్యూఢిల్లీ,మే26(జై భీమ్ న్యూస్):**

ఘాజీయాబాద్‌లో వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకోడానికి వెళ్లిన నోయిడా పోలీసు బృందంపై నేరస్థుడి సహచరులు కాల్పులు జరుపగా ఓ 28 ఏళ్ల కానిస్టేబుల్ చనిపోయాడు. మసూరి ప్రాంతంలోని నహల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నోయిడాలోని ఓ దోపిడి కేసులో ఖదీర్ కావలసిన నేరస్థుడు. అతడిని పట్టుకోడానికి పోలీస్ బృందం వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. తలకు తుపాకీ గాయం కావడంతో కానిస్టేబుల్ సౌరభ్ కుమార్ దేశ్‌వాల్‌ను యశోద ఆసుపత్రికి తరలించగా, ఆయన అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. కానిస్టేబుల్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని గౌతం బుద్దా నగర్ కమిషనరేట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు సచిన్ రాథి, ఉదిత్ సింగ్, సుమిత్, నిఖిల్ కూడా గాయపడ్డారు. ఇదిలావుండగా గౌతం బుద్ధ నగర్ కమిషనర్ లక్ష్మీ సింగ్ తన జీతం నుంచి లక్ష రూపాయలను దేశ్‌వాల్ కుటు-ంబసభ్యులకు ప్రకటించారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ తన జీతం నుంచి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తారని కూడా తెలిపారు. కాగా గందరగోళం పరిస్థితిలో ఖదీర్ తప్పించుకున్నాడు, అయితే అతడిని తర్వాత మళ్లీ పట్టు-కున్నారు. ఇప్పుడు కస్టడీలోనే ఉన్నాడు. అతడిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పోలీసులపై దాడిచేసిన ఖదీర్ సోదరుడు ఆదిల్, ఇంకా దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# రాజస్థాన్ కోటలో మరో విద్యార్థి ఆత్మహత్య

**జయపుర,మే26(జై భీమ్ న్యూస్):**

పోటీ పరీక్షల శిక్షణకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 18 ఏళ్ల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. 2025లో ఇది 15 వ ఘటన కాగా, ఈ నెలలోనే రెండో ఆత్మహత్య. పోలీసుల కథనం ప్రకారం , జమ్ముకశ్మీర్‌కు చెందిన 18 ఏళ్ల విద్యార్థిని జీషాన్ నెల క్రితం కోటాకు వచ్చి.. ప్రతాప్ చౌరాహా ప్రాంతంలో పేయింగ్‌గెస్ట్‌గా ఉంటూ నీట్‌కు సిద్ధమవుతోంది. ఆదివారం సాయంత్రం ఆమె తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడింది. తరువాత వారు తిరిగి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించక పోవడంతో విద్యార్థి స్నేహితురాలికి కాల్ చేశారు. ఆమె జీషాన్ గది వద్దకు వెళ్లగా లోపలి నుంచి గడియ వేసి ఉండడంతో ... ఇతరుల సాయంతో తలుపులు పగులగొట్టారు. అక్కడ ఆ విద్యార్థిని ఉరి వేసుకొని ఉండడంతోవెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నీట్ అభ్యర్థి మే 3 న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల విద్యార్థుల బలవన్మరణాల కేసుపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు కోటా లోని పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది. ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీసింది. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.

# గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

**ఎసిబికిచిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్**

**ఖమ్మం,మే26(జై భీమ్ న్యూస్):**

ఓ రైతు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్ట్రార్‌కు కార్యాలయంలో అందిస్తుండగా వారిద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం





**ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం**
**గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక**
**కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్**

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విధంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కెసిఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

**నమ్మిన వారినీ ఎక్కువ కాలం ఉండనీయరు**
**కవిత విషయంలో ఎక్కడో తేడా వచ్చింది: ఈటెల**

**హైదరాబాద్,మే26(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని అన్నారు. కవిత విషయం లోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం, అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుందని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడుస్తున్నాయని అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, అయన మాతో టచ్‌లో లేరని స్పష్టం చేశారు.

# పూర్తిస్థాయి డిజిపిగా హరీష్ గుప్తా

**అమరావతి,మే26(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ పూర్తిస్థాయి రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించారు. రెండు సంవత్సరాల పాటు- డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగనున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్యానెల్ నుంచి హరీష్ కుమార్ గుప్తా పేరును సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఏపీ ఇన్‌చార్జి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఈమేరకు ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా కొనసాగనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హరీశ్‌కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌కు చెందిన ఆయన.. ఖమ్మం ఏఎస్పీగా తన తొలి పోస్టింగ్ పొందారు. మెదక్, పెద్దపల్లిలలో ఏఎస్పీగా సేవలందించారు. కృష్ణా, నల్గొండ జిల్లాల ఎస్పీగా, హైదరాబాద్ సౌత్‌జోన్ డీసీపీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. గుంటూరు రేంజి ఐజీగా, శాంతిభద్రతల విభాగం, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం అదనపు డీజీపీగా పనిచేశారు. పోలీసు నియామక మండలి ఛైర్మన్‌గా, రైల్వే డీజీగా విధులు నిర్వహించారు. 2022 మే నుంచి హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. జనవరి 31న అప్పటి డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయడంతో.. ఇన్‌ఛార్జి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తాను ప్రభుత్వం నియమించింది. తాజాగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించింది.

# వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్పు

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**అమరావతి,మే26(జై భీమ్ న్యూస్):**

మరోసారి మారిన కడప పేరుకు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. గతంలో ఉన్న కడప పేరును గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వైఎస్సార్ జిల్లాగా పేరు మారుస్తూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.. అయితే, దీనిపై ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు నిరసన తెలిపాయి. 200 సంవత్సరాల చరిత్ర కలిగిన కడప పేరు మార్పుపై ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో అభ్యంతరం తెలుపుతూ వచ్చాయి... ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కడప పేరు మార్పు వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది... వైఎస్సార్ పేరుతో పాటు కడప అన్న పదాన్ని కూడా చేర్చాలని ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయి.. ఈ మేరకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కడప పేరు మార్పుపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.. పేరు మార్పుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నెలలోపు తెలపాలని కడప కలెక్టర్ శ్రీధర్ నోటిఫికేషన్ జారీ చేశారు.. ఈనెల 25 ఆఖరి తేదీ గడువు ముగియడంతో పాటు, ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో ప్రభుత్వానికి కడప పేరు మారుస్తూ నివేదికలు పంపారు జిల్లా అధికారులు... ఈ మేరకు ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరు మారుస్తూ వైఎస్సార్ కడప జిల్లాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ఇకపై వైఎస్సార్ జిల్లా కాస్తా.. వైఎస్సార్ కడప జిల్లాగా మారిపోయిందన్నమాట.. కాగా, వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# ఏడాదిలో ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారు

**- మహానాడులో తీర్మానం చేసే దమ్ముందా - ప్రభుత్వానికి మాజీమంత్రి రోజా సవాల్**

**తిరుపతి,మే26(జై భీమ్ న్యూస్) :**

కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడే వాళ్లు ఇక్కడ ఎవరూ లేరని మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేశారన్నారు. రోజుకొకరిపై అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కూటమి నేతలు చేసిన పనులకు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయ్యాక రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎలా ఉంటుందో చూపిస్తామని రోజా చెప్పుకొచ్చారు. తిరుపతిలో మాజీ మంత్రి ఆర్కే రోజా మీడియాతో మాట్లాడుతూ...ఏడాదిలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని మహానాడులో తీర్మానం చేసే దమ్ము టీడీపీకి నేతలకు ఉందా?. ఏ హామీలు అమలు చేశారని మహానాడు నిర్వహిస్తున్నారో టీ-డీపీ నేతలు సమాధానం చెప్పాలి. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, కాకాణిపై కేసులు అక్రమంగా పెట్టారు. అక్రమ కేసులకు భయపడే వారు ఇక్కడ ఎవరూ లేరు. రాబోయే రోజుల్లో కూటమి నేతలు చేసిన పనులకు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటు-ంది. జగన్ మళ్లీ సీఎం అయ్యాక రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎలా ఉంటు-ందో చూపిస్తాం. లిక్కర్ స్కామ్ అనేది ఒక పెద్ద అబద్ధం. స్కామ్ జరగలేదు, టీ-డీపీ మాత్రం స్కామ్ జరిగిందంటూ కేసులు పెట్టి వేధిస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక లిక్కర్, ఇతర స్కామ్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌కు టీమిండియా కీపర్ ఎవరు..?

భారత టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభమైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత, యువ జట్టుతో ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు బీసీసీఐ జట్టును ప్రకటించింది. ఈ సిరీస్ జూన్ 20న ప్రారంభం కానుంది. ఈ జట్టులో వికెట్ కీపర్ బాధ్యతలను రిషబ్ పంత్, యువ సంచలనం ధృవ్ జురెల్ పంచుకోనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో, 18 మంది సభ్యుల ఆటగాళ్లకు టీమ్ ఇండియాలో స్థానం లభించింది. శుభ్‌మాన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. టీం ఇండియా ప్రకటించిన తర్వాత, అందరి కళ్ళు ప్లేయింగ్ 11 పై ఉన్నాయి. ముఖ్యంగా వికెట్ కీపర్ విషయానికొస్తే, గౌతమ్ గంభీర్ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో రిషబ్ పంత్ లేదా మరొకరికి అవకాశం ఇవ్వవచ్చు. ఈ చర్చ ప్రస్తుతం జోరుగా సాగుతోంది.ఐపీఎల్ 2025లో రిషబ్ పంత్ ఐదు మ్యాచ్‌ల్లో 9 ఇన్నింగ్స్‌లలో 28 సగటుతో 255 పరుగులు సాధించాడు. ఈ సమయంలో అతను ఒకే ఒక అర్ధ సెంచరీ మాత్రమే చేశాడు. అత్యధిక స్కోరు 61 పరుగులు. ఈ ప్రదర్శన పంత్ ప్రమాణాలకు తగ్గట్టుగా లేదు. ఇటువంటి సందర్భంలో, ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో ధ్రువ్ జురెల్ తన స్థానానికి అర్హుడిగా భావిస్తున్నారు. కానీ, ధ్రువ్ జురెల్ గౌతమ్ గంభీర్ మొదటి ఎంపిక కాదు. దీనికి ప్రధాన కారణం పంత్ దూకుడు, ఆటతీరు టెస్ట్ క్రికెట్‌లో వికెట్ కీపర్‌గా అతనిని మొదటి ఎంపికగా చేయడమే. రెండవ ప్రధాన కారణం ఏమిటంటే అతను ఈ జట్టుకు వైస్ కెప్టెన్. వైస్ కెప్టెన్‌గా, ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో అతనికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇప్పుడు ధ్రువ్‌కి ఈ సిరీస్‌లో అవకాశం లభించదని చెప్పడం లేదు. ఇది 5 మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్. కాబట్టి, అతనికి ఖచ్చితంగా స్థానం





లభిస్తుంది. ఒక ఆటగాడు (రిషబ్ పంత్) వరుసగా 5 మ్యాచ్‌లు ఆడటం సాధ్యం కాదు. కాబట్టి జట్టులో చోటు ఉంటుంది. అయితే, టీం ఇండియా ప్రాధాన్యత మొదటి వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్. పంత్ మొత్తం క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడుకుంటే, అతను 43 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 75 ఇన్నింగ్స్‌లలో 42 సగటు, 70 స్ట్రైక్ రేట్‌తో 2948 పరుగులు చేశాడు. అతను 6 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీలు చేశాడు. అతని అత్యధిక స్కోరు 159 పరుగులు.

## సునీల్ నరైన్ ప్రపంచ రికార్డు..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఒక జట్టు తరుపు అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ గా అరుదైన ఘనత సాధించాడు. ఆదివారం రాత్రి అరుణ్ జైట్లీ స్టేడియంలో సన్ రైజర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో నరైన్ ఆల్ టైమ్ ౨20 రికార్డు సాధించాడు. అభిషేక్ ను అవుట్ చేయడంతో నరైన్.. ౨20లలో తన 209వ వికెట్‌ను సాధించాడు. దీంతో ఐపిఎల్ లో ఒక జట్టుకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా రికార్డు సృష్టించాడు. నాటింగ్‌హామ్‌షైర్ తరపున 208 వికెట్లు తీసిన సమిత్ పటేల్‌ను నరైన్ అధిగమించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను కూడా పెవిలియన్ పంపిన ఖఖ= ఆల్ రౌండర్ మరో వికెట్ పడగొట్టిన నరైన్ మొత్తం 210 వికెట్లు సాధించాడు. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై సన్ రైజర్స్ 110 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కోల్ కతా 168 పరుగులకే ఆలౌటైంది.

## ప్లేఆఫ్స్‌కి ముందు పంజాబ్ కింగ్స్‌కు ఊహించని షాక్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ చివరి దశకు చేరుకుంది. మే 29వ తేదీ నుంచి ప్లేఆఫ్స్ ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కి దూసుకెళ్లాయి. దీంతో ఏ జట్లు ఫైనల్స్‌కి వెళ్తాయో.. ఏ జట్టు ట్రోఫీని ముద్దాడుతుందో అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే ప్లేఆఫ్స్‌కి ముందు పంజాబ్ కింగ్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్పిన్నర్ యువజేంద్ర చాహల్ గాయపడ్డాడు. గాయం కారణంగా చాహల్ శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పాల్గొనలేదు. చాహల్‌కు గాయమైన విషయాన్ని అసిస్టెంట్ కోచ్ సునీల్ జోషి ధృవీకరించారు. అయితే అతను ఏ గాయంతో బాధపడుతున్నాడనే విషయాన్ని బయటపెట్టలేదు. "చాహల్ చిన్న గాయంతో బాధపడుతున్నాడు.. అందుకే అతనికి మేము విశ్రాంతిని ఇచ్చాం. అతను మా తదుపరి మ్యాచులకు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నాం" అని సునీల్ జోషి అన్నారు. ఒక వేళ చాహల్ గాయం కారణంగా పంజాబ్ మిగిలిన మ్యాచ్‌లకు దూరమైతే.. అది ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌లో చాహల్‌కి బదులు జట్టులోకి వచ్చి ప్రవీణ్ దూబే 1 వికెట్ మాత్రమే తీసి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. చాహల్ ఈ సీజన్‌లో 12 మ్యాచులు ఆడి.. 9.56 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టాడు. ఇక లీగ్ దశలో పంజాబ్ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో మే 26న తలపడనుంది.

## సర్ఫరాజ్‌కు సరైన అవకాశం రాలేదు

ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత క్రికెట్ జట్టుని శనివారం బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన ఈ సిరీస్‌కి ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రిటైర్‌మెంట్ ప్రకటించారు. తాజాగా ప్రకటించిన జట్టుకి కెప్టెన్సీ పగ్గాలు శుభ్‌మాన్ గిల్‌కు దక్కాయి. వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ఎంపిక అయ్యాడు. దాంతో పాటు కరుణ్ నాయర్, సాయి సుదర్శన్ టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. అయితే భారత జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్న సర్ఫరాజ్ ఖాన్‌కు ఈసారి కూడా నిరాశే ఎదురైంది. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన ఫిబ్రవరిలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఆరంగేట్రం చేసిన సర్ఫరాజ్.. ఆ తర్వాత బార్డర్-గవాస్కర్ ట్రోఫీ జట్టుకి ఎంపిక అయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్ కూడా అతనికి ఆడే అవకాశం రాలేదు. దీంతో ఆడే అవకాశం ఇవ్వకుండా అతనిపై వేటు ఎలా వేస్తారని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. 'బార్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత రెడ్‌బాల్ క్రికెట్ జరగలేదు. రంజీ మ్యాచ్‌లు జరిగినా గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ ఆడలేకపోయాడు. దీంతో అతను ఫామ్ నిరూపించుకోవడానికి సరైన అవకాశం దొరకలేదు. నేను గతంలో చూశాను.. జట్టు సిరీస్ ఓడిపోతే.. 13, 14, 15 స్థానాల్లో ఉన్న ఆటగాళ్లపై వేటు పడుతోంది' అని గవాస్కర్ పేర్కొన్నారు.




## ఈ 4గురు ఆటగాళ్ల దశ తిరిగినట్లే..?




ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని కెప్టెన్సీలో గుజరాత్ జట్టు తరపున అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌లో గిల్‌తో పాటు చాలా మంది భారత ఆటగాళ్ళు ఉన్నారు. భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 నెలల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించారు. ఈ కాలంలో, టీం ఇండియా కమాండ్‌ను శుభ్‌మాన్ గిల్‌కు అప్పగించారు. గిల్ కెప్టెన్ కావడంతో, అతని సన్నిహిత ఆటగాళ్లకు కూడా జట్టులో అవకాశం లభించింది. ఒకరు లేదా ఇద్దరు కాదు, నలుగురు ఆటగాళ్లకు చోటు లభించింది. వీళ్లంతా ఇంగ్లాండ్‌కు బయలుదేరుతారు. ఈ సమయంలో ఐపీఎల్ జరుగుతోంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని కెప్టెన్సీలో గుజరాత్ జట్టు తరపున అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌లో గిల్‌తో పాటు చాలా మంది భారత ఆటగాళ్ళు ఉన్నారు. వీరిలో మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి సుదర్శన్ పేర్లు ఉన్నాయి. ఈ నలుగురు ఆటగాళ్ళు ప్రస్తుతం తమ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. నలుగురు గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్ళు భారత టెస్ట్ జట్టులో కూడా చోటు సంపాదించారు. టెస్ట్ జట్టులో చోటు సంపాదించడానికి కారణం వారి ఇటీవలి ఫామ్. సిరాజ్, సుందర్ ఇప్పటికే భారత టెస్ట్ జట్టులో భాగమైన విషయం తెలిసిందే. అయితే, ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ కూడా కొంతకాలంగా ఐపీఎల్‌లో ఆకట్టుకుంటోంది. అతని బౌలింగ్ గురించి చెప్పాలంటే, అతను 13 మ్యాచ్‌ల్లో 21 వికెట్లు పడగొట్టాడు. అందుకే సెలెక్టర్లు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మరోసారి అవకాశం ఇచ్చారు. సాయి సుదర్శన్ గురించి చెప్పాలంటే, అతను ప్రస్తుతం భారత ఆటగాళ్లలో అత్యంత స్థిరంగా పరుగులు సాధించిన ఆటగాడు. శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలోని జట్టుకు అతని బ్యాట్ నుంచి నిరంతరం పరుగులు వస్తున్నాయి. సాయి సుదర్శన్ పొట్టి ఫార్మాట్‌లో ఇంత బాగా రాణిస్తుంటే, లాంగ్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని అనుభవజ్ఞులైన ఆటగాళ్ళు, క్రికెట్ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే లాంగ్ ఫార్మాట్‌లో అతను ఎక్కువ బంతులు సంధించగలడు. అందుకే భారత సెలెక్టర్లు అతనికి ఇంగ్లాండ్ జట్టులో అవకాశం ఇచ్చారు. అతని ఆటతీరును పరిశీలిస్తే, శుభ్‌మాన్ గిల్ జట్టు తరపున సుదర్శన్ 13 మ్యాచ్‌ల్లో 53 సగటుతో 638 పరుగులు చేశాడు.

## అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో

పాకిస్తాన్ భారతదేశాన్ని తన అస్తిత్వానికి ముప్పుగా పరిగణిస్తుండగా, భారత్ చైనాను ప్రథమ శత్రువుగా, పాకిస్తాన్ ను మరో శత్రువుగా, భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నదని అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పేర్కొంది. 2025లో ప్రపంచానికి ముప్పుగా పరిణమిస్తున్న అంశాలపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఓ నివేదిక రూపొందించింది. భారత ప్రధాని నరేంద్రమోడీ రక్షణ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో ప్రపంచ నాయకుడుగా అవతరిస్తున్నారని, చైనా ను ఎదుర్కొనే దృష్టితో భారత్ ను బలమైన సైనిక శక్తిగా రూపొందించడంపై దృష్టి పెట్టారని ఈ నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారతదేశం చైనాను ప్రధాన శత్రువుగా చూస్తూనే, పాకిస్తాన్ ను తక్షణ భద్రతా సమస్యగా పరిగణిస్తున్నదని, ముఖ్యంగా మేలో భారత్-పాక్ సైన్యాలు పరస్పరం దాడులకు దిగిన తర్వాత ఈ భావన పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గాం లో టెర్రరిస్ట్ లదాడి, మే 7న భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాక్ లోని టెర్రరిస్ట్ మౌలిక సదుపాయాలపై దాడులు, మే 7 నుంచి మే 10 వరకూ రెండు సైన్యాలు డ్రోన్లు, క్షిపణులు, మందుగుండు సామగ్రితో దాడులకు పాల్పడడం, మే 10న కాల్పుల విరమణకు అంగీకరించిన అంశాలను అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నివేదికలో సమగ్రంగా వివరించింది. చైనా ప్రభావాన్నిదీటుగా ఎదుర్కొనేందుకు, ప్రపంచ నాయకత్వ పాత్రను మరింత పెంచుకునేందుకు భారతదేశం ముఖ్యంగా హిందూ మహా సముద్ర ప్రాంతంలో ద్వైపాక్షిక భాగస్వామ్యాలకు అత్యతం ప్రాధాన్యం ఇస్తోందని ఆ నివేదిక లో పేర్కొన్నారు. భారతదేశం- చైనా సరిహద్దు వివాదాన్ని, 2020 లో రెండు దేశాల మధ్య ఘర్షణ ను కూడా నివేదిక ప్రస్తావించింది,. ఆ తర్వాత కూడా సరిహద్దు వివాదం పరిష్కారం కాలేదని పేర్కొన్నది. భారతదేశం సైనిక ఆధునీకరణకు, మేడ్ ఇన్ ఇండియా ప్రోత్సాహంతో దేశీయ రక్షణ పరిశ్రమలకు ఇస్తున్న ప్రాధాన్యం, అణుసామర్థ్యం పెంచుకోవడం, అగ్ని -1, ఎంఆర్ బిఎం, అగ్ని -5 పరీక్షల విజయవంతం అన్ని అంశాలనూ, రష్యా - భారత సంబంధాలను కూడా అమెరికా ఏజెన్సీ నివేదికలో ప్రస్తావించింది.

## రోహిత్ శర్మకు మరో షాక్ ఇవ్వనున్న గౌతమ్ గంభీర్..?




గౌతమ్ గంభీర్ వ్యాఖ్యలు రోహిత్ శర్మ అభిమానులకు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, భారత క్రికెట్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ చర్చలు జరగడం సహజం. రాబోయే రోజుల్లో బీసీసీఐ వన్డే కెప్టెన్‌ను కూడా మార్చనుందా లేదా రోహిత్ శర్మనే కొనసాగించనుందా అనేది తెలియాల్సి ఉంది. భారత క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పుపై వస్తున్న వార్తలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. భారత టెస్ట్ క్రికెట్ కెప్టెన్సీకి రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన తర్వాత, కొత్త కెప్టెన్ ఎంపికపై తీవ్ర చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో, టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ ఉండాలని తాను కోరుకుంటున్నట్లు పరోక్షంగా సూచించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ఇది రోహిత్ శర్మకు "బ్యాడ్ న్యూస్"గా మారనుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌కు యంగ్ ప్లేయర్ శుభ్మన్ గిల్‌ను ఎంచుకున్న సంగతి తెలిసిందే. టీ20 ఫార్మాట్‌కు సూర్యకుమార్ యాదవ్ ఉండగా, వన్డే ఫార్మాట్‌కు రోహిత్ శర్మ సారథ్యం వహిస్తున్నాడు. ఒక కోచ్‌గా, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్‌తో పనిచేయడం చాలా సులువుగా ఉంటుందని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. ఒకే వ్యక్తి నాయకత్వంలో ప్రణాళికలు, వ్యూహాలు రూపొందించడం సమర్థవంతంగా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. అయితే, ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో, ఏడాది పొడవునా ఒకే ఆటగాడు అన్ని ఫార్మాట్లు ఆడటం, పైగా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించడం అసాధ్యమని కూడా గంభీర్ అంగీకరించారు. 10 నెలల అంతర్జాతీయ క్రికెట్, ఆపై ఐపీఎల్ వంటి టోర్నమెంట్లు ఆటగాళ్లపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తాయని ఆయన వివరించారు. ఈ ఒత్తిడిని పంచుకోవడానికి ఇద్దరు కెప్టెన్లు ఉండటం మంచిదని గంభీర్ పేర్కొన్నారు.రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీకి రాజీనామా చేసినప్పటికీ, అతను వన్డే ఫార్మాట్‌లో కెప్టెన్‌గా కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే, గంభీర్ వ్యాఖ్యలు ఇప్పుడు రోహిత్ వన్డే కెప్టెన్సీకి కూడా ముప్పుగా మారగలవన్న చర్చకు దారితీశాయి. ఒకవేళ గంభీర్ మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ అనే తన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తే, అప్పుడు రోహిత్ శర్మ స్థానంలో కొత్త కెప్టెన్‌ను నియమించే అవకాశం ఉంది.

## మయన్మార్‌లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి

మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్టు ఐక్యరాజ్యసమితి శుక్రవారం వెల్లడించింది. మే9,10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్టు అంచనా వేసింది. ఈ విషయం నిర్ధారణ అయితే సముద్రంలో చోటు చేసుకున్న అత్యంత విషాదకర సంఘటనగా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్టు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలిప్రమాదం మే 9న చోటు చేసుకోగా, 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్టు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10 న రెండో నౌక ప్రమాదానికి గురికాగా, 21 మంది బతికి బయటపడినట్టు సమాచారం. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌లో నివసిస్తుంటారు. కానీ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు గాను లక్షలాది రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. మయన్మార్‌లో గత ఏడాది సైనిక తిరుగుబాటు అనంతరం , వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్ లోని శరణార్థ శిబిరాలు కిక్కిరిసి పోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లి పోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.2024లో సముద్రం లోనే ప్రమాదం జరిగి 657 మంది రోహింగ్యాలు మృతి చెందారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV

## శేఖర్ కమ్ముల నుంచి ఊహించని ట్రాన్స్




జూన్ 20 విడుదలకు రెడీ అవుతున్న కుబేర టీజర్ ఇవాళ లాంచ్ చేశారు. ఒక్క డైలాగు లేకుండా కేవలం బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో వచ్చే పాటతో నాగార్జున, ధనుష్, జిమ్ సరబ్ లను పరిచయం చేస్తూ విజువల్స్ ని మాత్రమే పొందుపరిచిన వైనం ఆసక్తికరంగా ఉంది. అక్కడక్కడా రష్మిక మందన్నని రివీల్ చేసినప్పటికీ ఆ ముగ్గురితోనే నిమిషంన్నర కంటెంట్ నిండిపోయింది. నాదే నాదే నాదే అంటూ డబ్బు కోసం మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు, ఏదైనా చేస్తాడనే అంతర్లీన సందేశంతో శేఖర్ కమ్ముల చేసిన ప్రయత్నం విభిన్నంగా ఉంది. బాలీవుడ్, హాలీవుడ్ స్టైల్ మిక్స్ చేస్తూ దానికి టాలీవుడ్ కోటింగ్ ఇచ్చినట్టుగా ఉంది.బ్యాక్ గ్రౌండ్ లో దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెంటాడేలా ఉంది. ఒక కోటీశ్వరుడు, ఒక ప్రభుత్వ అధికారి, ఒక బిచ్చగాడు. వీళ్ళ మధ్య జరిగే ముక్కోణపు ముక్కలాటే కుబేర. ఒకరితో మరొకరికి సంబంధం లేని వృత్తుల్లో ఉన్న వాళ్ళు ఎలా కలుసుకున్నారనే పాయింట్ వెరైటీగా ఉండనుంది. ధనుష్ ని వెనకుండి నడిపించే పాత్రలో నాగార్జున ప్రాధాన్యత ఏంటో చిన్న క్లూస్ ఇచ్చిన కమ్ముల అంతకన్నా ఎక్కువ కథను గెస్ చేసే అవకాశం ఇవ్వలేదు. ఇంకా ట్రైలర్ బాకీ ఉంది కాబట్టి అప్పటిదాకా వేచి చూడాల్సిందే. మొత్తానికి అంచనాలు రేపడంలో శేఖర్ కమ్ముల సక్సెసయ్యారనే చెప్పాలి. ఇంకో పాతిక రోజుల్లో థియేటర్లకు వస్తున్న కుబేరకు పోటీ పరంగా వారం ముందు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటుంది. ఒకవేళ దానికి పాజిటివ్ టాక్ వస్తే కాచుకోవడం అంత సులభంగా ఉండదు. కుబేర వచ్చిన వారం తర్వాత కన్నప్ప దిగుతాడు. మంచు విష్ణు చాలా ప్రెస్టీజియస్ గా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

## రావిపూడి దూకుడుకి చిరంజీవి బ్రేకు



ప్రమోషన్లలో తనకెవరూ సాటిరారనే రీతిలో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మెగా 157 విషయంలో అంతకంటే ఎక్కువ స్పీడ్ చూపిస్తున్నాడు. నయన తారతో ఇంట్రో ప్రోమో షూట్ చేయించి తమిళ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేసిన ఈ యంగ్ డైరెక్టర్, ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ మొదలైందనే దానికి సూచనగా చిరు కళ్ళమీద క్లాప్ కొట్టిన చిన్న క్లిప్ వదలడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. అయితే అనిల్ దూకుడుకి చిరు బ్రేక్ వేశారనే టాక్ అంతర్గతంగా వినిపిస్తోంది. ఇక్కడితో అప్డేట్స్ ఆపేయమని, ఓ రెండు షెడ్యూల్స్ అయ్యాక అప్పుడు మళ్ళీ ప్లాన్ చేసుకోమని మెగా స్టార్ సూచించారట.దీనికి కారణం లేకపోలేదు. మెగా 157 పుణ్యమాని రిలీజ్ కు రెడీగా ఉన్న విశ్వంభర మీద ఫ్యాన్స్ ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది. టీజర్ తర్వాత మెగా ఫాంటసీ మూవీ నుంచి ఎలాంటి పబ్లిసిటీ మెటీరియల్ బయటికి రాలేదు. ఇటీవలే కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో నిర్మాత విక్రమ్ రెడ్డి ఏదో బుక్ లాంచ్ చేసి ఫోటోలు పంచుకున్నారు కానీ ఆ పుస్తకంలో ఉన్న రహస్యమేంటో చెప్పలేదు. ఆ మధ్య వచ్చిన రామ రామ లిరికల్ సాంగ్ కు వ్యూస్ అయితే భారీగా ఉన్నాయి కానీ సోషల్ మీడియాలో ఆశించినంత రీచ్ తెచ్చుకోని మాట వాస్తవం. అందుకే వేగం పెంచమని మెగా ఫ్యాన్స్ క్రమం తప్పకుండా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇంకోవైపు తమ్ముడు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు, ఓజి రెండు రిలీజ్ డేట్లు వచ్చేశాయి. విశ్వంభర మాత్రం అదిగో ఇదిగో అంటూ ఊరించడం తప్ప ఎలాంటి న్యూస్ వదలడం లేదు. ఇంకో స్పెషల్ సాంగ్ షూట్ చేయాల్సి ఉందనే ప్రచారం జరిగింది కానీ ఇప్పుడది ఉంటుందో లేదోననే అనుమానం ఫ్యాన్స్ లో తలెత్తుతోంది.

## వెంకీ త్రివిక్రమ్ సినిమా ఇంత వేగంగానా



అల్లు అర్జున్ తో ప్లాన్ చేసుకున్న ఫాంటసీ మూవీ చాలా ఆలస్యమయ్యేలా ఉండటంతో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆలోగా వేరే హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేసుకోవడం గురించి గత నెల నుంచే వార్తలు విరివిగా వస్తున్నాయి. విక్టరీ వెంకటేష్ తో ప్రాజెక్టు దాదాపు ఖాయమైనట్టుగా ఇండస్ట్రీలో వినిపిస్తూనే ఉంది. తాజా అప్డేట్ ఏంటంటే దీని ప్రకటన ప్లస్ అఫీషియల్ లాంచ్ జూన్ 6న ఉండొచ్చట. ఆ మేరకు ముహూర్తం పెట్టారని తెలిసింది. ఇప్పటిదాకా ఈ కాంబోకు సంబంధించిన ఎలాంటి అఫీషియల్ న్యూస్ బయటికి రాలేదు. లీకులైనా సరే అవి విశ్వసనీయ వర్గాల నుంచి కావడంతో ఈ కలయిక మీద నమ్మకం కుదిరింది. హారిక హాసిని బ్యానర్ పై రూపొందే ఈ ఎంటర్ టైనర్ కు ఆనందరావు టైటిల్ పరిశీలనలో ఉన్నట్టు ఒక సమాచారం, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి తరహాలో ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఇది ఉంటుందట. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఫన్, ఎమోషన్స్ కి పెద్ద పీట వేయబోతున్నట్టు సమాచారం. 2026 వేసవి విడుదలని టార్గెట్ చేసుకోబోతున్నట్టు తెలిసింది. ముందు సంక్రాంతి అనుకున్నారు కానీ అదే పండక్కు చిరంజీవి %-% వెంకటేష్ మల్టీస్టారర్ వస్తోంది కనక ఒకే టైంలో క్లాష్ కి వెంకీ ఒప్పుకోరు కాబట్టి ఆ ఛాన్స్ లేనట్టే. త్రివిక్రమ్ సైతం హడావిడిగా తీసే ఉద్దేశంలో లేరట. ఎంత మెల్లగా తీసినా ఏడాది లోపే రిలీజ్ కావడం ఖాయం. సంగీత దర్శకుడి తమనే ఎంపికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. హీరోయిన్ గా రుక్మిణి వసంత్ పేరు తిరుగుతోంది కానీ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ లో బిజీగా ఉన్న తను డేట్ల సర్దుబాటు గురించి చూస్తోందని వినికిడి.

# అందరినీ మెప్పించే 'యుఫోరియా'



గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణశేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణశేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, సారా అర్జున్, నాసర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. శనివారం ఈ చిత్రం నుంచి 'ఫ్లై హై' అంటూ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏఎంబీలోని శరత్ సిటీ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. 'ఫ్లై హై' అంటూ సాగే ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. కాళ భైరవ అందించిన బాణీ ట్రెండీగా ఉంది. ఇక ఈ పాటను కాళ భైరవ, పృథ్వీ చంద్ర, గాయత్రి నటరాజన్ ఆలపించారు. ఈ పాట పిక్చరైజేషన్ చూస్తుంటే నేటి యూత్, మత్తులో మునగడం, నైట్ అవుట్స్, ఫ్రెండ్స్‌తో చిల్ అవ్వడం వంటి అంశాలను చూపించారు. యూత్‌కు ఇన్‌స్టంట్ కిక్ ఇచ్చేలా ఈ పాటను గుణ శేఖర్ పిక్చరైజ్ చేసినట్టు కనిపిస్తోంది. సాంగ్ లాంచ్ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దర్శకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ, 'ఆడియెన్స్ చూపించే ఎనర్జీయే 'యుఫోరియా'. ఇదే ఎనర్జీ సినిమాలోనూ ఉంటుంది. ఈ 'ఫ్లై హై'లానే ఇంకో మూడు పాటలు ఉంటాయి. అన్నీ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. కాళ భైరవ అద్భుతమైన పాటలు ఇచ్చారు. కంప్లీట్ యూత్ ఫుల్ బ్యాక్ డ్రాప్‌తో ఈ మూవీని తీస్తున్నాను' అని తెలిపారు.

# ఆ నలుగురిలో నేను లేను

గత వారం రోజులుగా ఇండస్ట్రీని కుదిపేసిన థియేటర్ల బంద్ వ్యవహారం నిన్న ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లేఖతో కొత్త మలుపు తీసుకున్న సంగతి తెలిసిందే. పాలనలోకి వచ్చి ఏడాదైనా కనీసం ఓసారైనా ముఖ్యమంత్రిని కలిసే చొరవ తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూనే రిటర్న్ గిఫ్ట్ కు థాంక్స్ అంటూ వ్యంగ్యంగా పరిశ్రమ తీరు పట్ల విమర్శించడం హాట్ టాపిక్ అయ్యింది. ఈ సందర్భంగా ఈ రోజు అల్లు అరవింద్ ప్రత్యేకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తనవైపు చెప్పాలనుకున్న విషయాలను వివరించారు. అందులో కొన్ని కీలకమైనవి ఉన్నాయి. ముఖ్యంగా ఇండస్ట్రీని గుప్పిట్లో పెట్టుకున్న ఆ నలుగురు గురించి.పదిహేనేళ్లుగా ఆ నలుగురు గురించి హైలైట్ చేస్తూ వస్తున్నారని, కానీ వాళ్ళలో నేను లేనని అరవింద్ కుండ బద్దలు కొట్టేశారు. ఏపీ తెలంగాణలో తనకు థియేటర్లు లేవని, హైదరాబాద్ లో ఉన్న ఏఏఏ తప్ప దేనికీ తాను ఓనర్ ని కానని తేల్చేశారు. అంతే కాదు ఆంధ్రప్రదేశ్ లో పదిహేను కంటే తక్కువ స్క్రీన్లు తనకు లీజులో ఉన్నాయని, ఇకపై వాటిని రెన్యూవల్ చేసే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా వస్తున్న టైంలో బంద్ పిలుపు ఇవ్వడం ద్వారా దుస్సాహసం చేశారని చెబుతున్న అరవింద్ పవన్ సూచించినట్టు ఎప్పుడో చంద్రబాబు నాయుడుని కలవాల్సిందని, చేయకపోవడం తప్పేనని అన్నారు. పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన అల్లు అరవింద్ ప్రధానంగా ఆ నలుగురిలో లేనని చెప్పడానికే ప్రాధాన్యం ఇచ్చారు. అన్ని మార్గాలు మూసుకున్నప్పుడు బంద్ లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి కానీ ఇలా హఠాత్తుగా పిలుపు ఇవ్వడం వల్లే తాను మీటింగులకు దూరంగా ఉన్నానని అరవింద్ అన్నారు.



# మణిరత్నం భలే చెప్పాడు

ఇప్పుడు సినిమా ఎలా ఉంది అన్న దాని కంటే.. ఎంత ఓపెనింగ్స్ రాబట్టింది.. ఓవరాల్‌గా ఎంత వూలు చేసింది అన్నదే చర్చనీయాంశంగా మారింది. సినిమా మొదలైనప్పుడే దాని కలెక్షన్ టార్గెట్ల గురించి మాట్లాడుకుంటున్నారు. వెయ్యి కోట్ల వసూళ్లు అన్నది ఇప్పుడు ప్రతి ఇండస్ట్రీకీ ఒక బెంచ్ మార్క్ అయిపోయింది. బాలీవుడ్, టాలీవుడ్ ఎప్పుడో ఈ ఘనతను అందుకున్నాయి. కానీ దేశంలో పెద్ద ఇండస్ట్రీల్లో ఒకటైన కోలీవుడ్ మాత్రం ఇంకా ఆ మార్కును అందుకోలేదు.ఇదే విషయమై తమిళ లెజెండరీ డైరెక్టర్ మణిరత్నంను ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నిస్తే.. ఆయన తనదైన శైలిలో బదులిచ్చారు. తాను వెయ్యి కోట్ల సినిమా చేయలేనని తేల్చి చెప్పిన ఆయన.. తన వరకు ఎంత మంచి సినిమా తీశామన్నదే ముఖ్యం అని అని చెప్పారు."ఒకప్పుడు బాగున్న సినిమా, బాలేని సినిమా అనేది మాత్రమే మాట్లాడుకునేవాళ్లం. ఫిలిం మేకర్స్ అయినా సరే.. ప్రేక్షకులు అయినా సరే ఇదే చూసేవారు. సినిమా బాగుండి దానికి మంచి వసూళ్లు వస్తే అది బోనస్. ముందు మంచి సినిమా తీయడమే లక్ష్యంగా ఉండేది. ఒక దర్శకుడు మంచి సినిమా తీస్తే దాన్ని మించి తీయాలని మరొకరు చూసేవాళ్లు. తమ గత చిత్రాన్ని మించి గొప్ప సినిమా తీయాలని కోరుకునేవారు. ఎప్పుడూ అలాగే ఉండాలి. కలెక్షన్ అనేది తర్వాతి విషయం. కానీ ఇప్పుడు సినిమా ఎన్ని కోట్లు వసూలు చేస్తుందని మాట్లాడుకుంటున్నారు. అసలు విషయాల కంటే దీని మీద ఎక్కువ దృష్టి ఎక్కువ ఉంటోంది. అది శ్రేయస్కరం కాదు. నా దృష్టిలో మంచి సినిమా, చెడ్డ సినిమా ఇవే ఉంటాయి. నేనైతే వెయ్యి కోట్ల సినిమా చేయలేను. అలా వసూళ్లను ప్రామాణికంగా తీసుకుని సినిమా చేయను. నా దృష్టి వసూళ్ల కంటే కంటెంట్ మీదే ఉంటుంది. లెక్కలేసుకుని సినిమా చేయలేను" అని మణిరత్నం స్పష్టం చేశారు.



## సింహాన్ని కెలకొద్దు: బండ్ల గణేష్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. సినీ రంగంపై చేసిన విమర్శలు సెగలు పొగలు కాదు.. ఏకంగా మంటలు పుట్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ రాసిన ఘాటు, సుదీర్ఘ లేఖపై సినీ పెద్దల స్పందన ఎలా ఉన్నా.. పరిశ్రమలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న కొందరు మాత్రం రియాక్ట్ అవుతున్నారు. ఇలాంటి వారిలో బన్నీ వాసు.. శనివారం రాత్రే పోస్టు చేయగా.. తాజాగా మరో నిర్మాత నాగ వంశీ కూడా రియాక్ట్ అయ్యారు. సినిమా పెద్దల మధ్య ఐక్యత లేదని.. సినీ రంగం ఏం చేస్తోందో కూడా అర్థంకావడం లేదని ఈ ఇద్దరు పేర్కొన్నారు.ఇక, తాజాగా మరో నిర్మాత, తరచుగా మీడియా ముందుకు వచ్చే బండ్ల గణేష్ మరింత ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు అభిమాని కూడా అయిన ఆయన.. సినీ పెద్దలను ఉద్దేశించి.. "సింహాన్ని కెలకొద్దు!" అని గట్టిగానే చెప్పుకొచ్చారు. 'సింహాన్ని దూరంగా ఉండి చూడండి తప్పులేదు. దగ్గరికెళ్లి కెలికారా.. ఇక మీ ఇష్టం' అంటూ పవన్ కళ్యాణ్ ఫోటో జతచేసి పోస్ట్ చేశారు. తాజాగా పవన్ రాసిన లేఖ.. అదే సమయంలో పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు సినిమా రిలీజ్‌కు ముందు హాళ్లను బంద్ చేస్తామన్న వ్యాఖ్యలు ఇండిస్ట్రీలో మంటలు రేపాయి. బండ్ల గణేష్ రాసిన విషయం కూడా.. దాదాపు పవన్‌ను కెలకొద్దని.. ఆయనతో సర్దుకుపోయే విధంగా పనిచేయాలని కూడా నిర్మాతలు, దర్శకులకు సూచించినట్టు అయింది. పవన్ సింహంలాంటోదని.. ఆయన్ని కెలికితే ఊరుకోరని గణేష్ క్లారిటీ ఇచ్చేశాడు. కాగా.. ఒక్క మాటే గణేష్ పేర్కొన్నా.. పదునైన వ్యాఖ్య కావడంతో ఆయన పోస్టుకు ప్రాధాన్యం ఏర్పడింది.